ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 20 జులై, 2024 | పేజీలు : 7



## పిహెచ్‌సిలలో మెరుగైన వైద్యం అందించాలి

## బురద పొలంలో ట్రాక్టర్ బోల్తా

### డ్రైవర్ మృతి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:**పొలం దున్నుతున్న ట్రాక్టర్ ఫల్టీ కొట్టడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం పరిధిలోని పల్లెపహాడ్ గ్రామంలో పొలం దున్నుతున్న డ్రైవర్ మంటిపల్లి నరసింహ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఫల్టీ కొట్టడంతో బురద పొలంలోనే ఇరుక్కు పోయి ఊపిరి ఆడక మృతి చెందినట్లు నార్కట్ పల్లి ఎస్ఐ అంతి రెడ్డి తెలిపారు. మృతుడు భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# సమస్యల పరిష్కారం ప్రజా ఉద్యమాలతోనే సాధ్యం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మునగాల పరగాణకు గొప్ప చరిత్ర
సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/మునగాల:** ప్రజా సమస్యల పరిష్కారం ప్రజా ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మునగాల పరగాణ చరిత్ర మరువలేనిదని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాధ స్మారక భవనంలో జరిగిన సిపిఐ విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలు ఉన్నంత కాలం కమ్యూనిజం సజీవంగా జీవిస్తూందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు తెల్లరేషన్‌కార్డు అనే ఆంక్షలు లేకుండా అందించాలని, రైతులు ఆందోళనలు చేయకుండానే ప్రభుత్వం తగిన బరోసా ఇవ్వాలని కోరారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో లేని పార్టీలు నేడు చరిత్రను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే భవిష్యత్ తరాలు క్షమించరని హితవు చెప్పారు. దేశ సంపద కొద్ది మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని, గ్రామాల్లో, పట్టణాల్లో సిపిఐ పార్టీ పటిష్ట పరుచుకుని, ప్రజా సంఘాలను బలోపేతం చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో బలాన్ని పెంచుకోని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిలంచర్ల ప్రభాకర్, నాయకులు రాఘవరెడ్డి, గుండగాని శ్రీను, దేశగాని శ్రీను, అనంతుల మధు, ఉప్పుల ఉపేందర్‌రెడ్డి, నారగాని వెంకన్న పాల్గొన్నారు.



## ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించిన కలెక్టర్

* హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

## అధికారులు పాదర్శకంగా పనిచేయాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల

## మాట ఇచ్చాం..మాఫీ చేశాం..మాట నిలబెట్టుకున్నాం

### రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎస్) :** ప్రజాపాలనలో రైతన్నకు మాట ఇచ్చాం నిలబెట్టుకున్నామని మాజీ మంత్రి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాతర్లపహాడ్ గ్రామంలోని రైతువేదిక నందు రైతులతో కలసి రుణమాఫీ సంబరాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండులక్షల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అన్నారు.రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకుని బతకాలనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం ఒకేసారి రెండులక్షల రుణమాఫీ అమలు చేస్తున్నదని తెలిపారు.2014లో అధికారంలో వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి రూ.25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయల చొప్పున మాత్రమే అమలు చేసిందన్నారు.2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పటికి రుణమాఫీ అమలుచేయలేదన్నారు.ధనిక రాష్ట్రాన్ని బిఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికి రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిన గత పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీపై అవాకులు,చవాకులు పేల్చడం,అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు.ఆగస్టు 15లోపు మిగతా లక్ష రూపాయల రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో తమ ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు.రూ.7లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్ధికభారం అయినప్పటికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.తెల్లరేషన్‌కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తారని బిఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకానికి ఇప్పటి వరకు రూ.635 కోట్ల 52 లక్షలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వలన ఏడునెలల కాలంలో 40లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు.ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి రూ.280 కోట్లు చెల్లించినట్లు చెప్పారు.రైతు రుణమాఫీని పండుగ వాతావరణంలో నిర్వహించుకుందామన్నారు.రైతులకు రుణమాఫీ చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి,కాకి కృపాకర్‌రెడ్డి,గోదాల రంగారెడ్డి పాల్గొన్నారు.




## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



అడ్డంకులు ఎదురైనా ఇచ్చిన మాట కోసం కట్టుబడి పనిచేస్తాం
రైతుల ఖాతాలలోకి జమ అయిన మాఫీ డబ్బులు..డిండి రైతుల సంబురాల ర్యాలీలో ఎమ్మెల్యే బాలునాయక్

# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఆకుల ఇంద్రసేనారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** తెలంగాణ రైతులకు రుణాలను మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మునిసిపల్ కెంద్రంలోని బస్టాండ్ ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ తెలంగాణలో రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి,7 నెలల పరిపాలనలో అమలు చేసి రైతు పక్షపాతి ప్రభుత్వమని రుజువు చేసుకున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు. రైతులకు రుణమాఫీ దేశ చరిత్రలో ఒకేసారి రూ.2లక్షలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య,సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య, నాయకులు ఉబ్బు వెంకట య్యా, గుండు మల్లయ్యా, కేతరాజు అచ్చయ్యా, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, మాదగొని శేఖర్, బొంగు జంగయ్యా, దేప రాజు, బండమీది వెంకటేష్, బొబ్బిళ్ళ మురళి, పెద్దగొని రమేష్, శామకూర రాజయ్యా,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం శారాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కెజెండాగే ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులతో బయాలజీ సబ్జెక్టుపై విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులతో ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రాముఖ్యత ఆరోగ్యానికి ఆటలకు గల సంబంధం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఉపాధ్యాయులు కాంతారావు, పిఈటి మధు, విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల లక్ష్మమ్మకు మాజీ ఎమ్మెల్యే ఘన నివాళి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:**మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్ రెడ్డి తల్లి ముత్యాల లక్ష్మమ్మ దశదినకర్మలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి రాజకీయ ప్రముఖులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి దేశ్ముఖి గ్రామానికి ఆమె చేసిన సేవలను కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ మాజీఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు రావుల శేఖర్ రెడ్డి, పోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ లింగస్వామి, కౌన్సిలేట్స్ కర్నాటి రవి, గుండు మధు, సీనియర్ నాయకులు చిట్టిపోలు శ్రీనివాస్, మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ చిల్లర జంగయ్యా,హరీష్ యాదవ్, జిల్లా యువజన నాయకులు వేముల సుమన్ గౌడ్, కొలను మోహన్ రెడ్డి,బంధారపు లక్ష్మణ్ గౌడ్, మల్లేష్ గౌడ్,నరసింహ, జంగయ్యా, నరేష్, శంకర్ యాదవ్, కుమార్ యాదవ్, అశోక్, సీత శ్రవణ్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం, బీర్ల, యెల్లంల చిత్ర పటాలకు క్షీరాభిషేకం



**ప్రజాపక్షం /మోటకొండూర్:** బావి భారత ప్రదాని రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సందర్భంగా ఇచ్చిన 2 లక్షల రుణమాఫీలో భాగంగా గురువారం లక్ష రూపాయల లోపు చేయడం పట్ల మోటకోండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యా, మండల పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్,మల్కయ్యా , పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ ,మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్ , ముదిరాజు సంఘం మండలాధ్యక్షులు భువనగిరి ఎల్లయ్యా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూమండ్ల లక్ష్మయ్యా, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు జాంపాల నాగచందర్ ,భూమండ్ల బంగారి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి రేగు రమేష్ , ఆదర్శ రైతు సంఘం నాయకులు బుగ్గ సతీష్ ,బుగ్గ సత్తయ్యా, యూత్ నాయకులు బుగ్గ సిద్ధులు బాల్ద రాజు, భూమండ్ల మహేష్, జంగవెల్లి రాజశేఖర్, భూమండ, మహేష్ ,వట్టిపల్లి మధు ,గవ్వల సిద్ధులు, లోడే మల్లేష్,వడ్డేబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలి




**ప్రజాపక్షం/రామన్నపేట:** మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని ప్రజలకు సక్రమంగా అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. సీపీఎం పోరుబాటలో భాగంగా తాళం వేసి ఉన్న ఆధార్‌కేంద్రం వద్ద మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ఉండాల్సిన ఏకైక ఆధార్ కేంద్రం నిత్యం తెరవకపోవడంతో 30 రోజుల వరకు ఆధార్ కేంద్రం మూసివేయబడుతుందని బోర్డు పెట్టడంతో ప్రజలు వెనుదిరిగి వెళ్లి వేరే మండలాల్లో చేయించుకుంటున్నారని అన్నారు. నిర్వాహకులను ప్రశ్నించగా సర్వర్ రావడం లేదని, అందుకే మూసి ఉంటుందని నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఉన్న ఒక్క ఆధార్ కేంద్రం పనిచేయకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోని ఆదార్ కేంద్రాన్ని ప్రతి రోజు సక్రమంగా నడిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గాదె నరేందర్, కమిటీ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నగేష్, బావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, గొరిగె సోములు, ఎర్ర రవీందర్, కట్టా అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై నూతన బ్రిడ్జి నిర్మించాలి




**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వకు అనుసంధానంగా ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై వెంటనే నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని, గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్కకాటుకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.శుక్రవారం వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించగా వర్కట్ పల్లి నుండి పొద్దుటూరుకు వెళ్లే లింకు రోడ్డులో ప్రమాదకరంగా మారిన బ్రిడ్జిపై నూతన బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, చేగురి నరసింహ, రొండి మల్లేశం, గోగు కిష్టయ్యా, చేగురి రాములు, రైతులు మీసాల మల్లయ్యా, ఏర్పుల అశోక్, మీసాల రవీందర్, రొండి ఐలయ్యా, బంగారు నర్సింహ, పల్లెర్ల శ్రీకాంత్, మీసాల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల సంబరాలు




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణా మాఫీ చేయడంతో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రాయగిరిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలేర్ల యాదగిరి ఆధ్వర్యంలో రైతులు సంబరాలు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాంగెల్లా పల్లి రవి కుమార్, బర్రె జహంగీర్, రాజు దొర, హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

## పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరు కావాలి

కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి




**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** పాఠశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్య కొరకు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఎంతో దోహదపడుతుందని కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. శుక్రవారం రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి శనివారం జరగబోయే టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ పై పలు సూచనలు చేసారు. పేరెంట్స్ మీటింగ్ వల్ల తమ పిల్లలకు ఏమేరకు విద్య అందుతుందో తెలుసుకొనే అవకాశం ఉంటుందని తప్పకుండా పేరెంట్స్ మీటింగ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా రావాలని కోరారు. సిఎంవో వెంట ప్రధానోపాధ్యాయులు కె.మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## రెండు రోజుల జనరల్ చెకప్ క్యాంప్



**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శుక్రవారం జయబేరి ఆటోమొబైల్స్ కీసర హైదరాబాద్ వారి సౌజన్యంతో మారుతి కంపెనీ సేల్స్ నిమిత్తం రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో ఫ్రీ జనరల్ చెకప్ క్యాంప్ నిర్వహించబడినని వర్క్ షాప్ మేనేజర్ మాద నవీన్ గౌడ్ తెలిపారు. వర్క్ షాప్ మేనేజర్ మాద నవీన్ గౌడ్ (7799945757) సేల్స్ మేనేజర్ నవీన్ గౌడ్ (9052033557) మరియు వర్క్ షాప్ మేనేజర్ నవీన్ గౌడ్ (9052033557) సేల్స్ కానీ సర్వీసింగ్ కానీ ఈ నెంబర్లకు సంప్రదించగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జయభేరి ఆటోమొబైల్స్ హైదరాబాద్ వర్క్ షాప్ వర్క్ షాప్ మేనేజర్ మాద నవీన్ గౌడ్ ఎగ్జిక్యూటివ్ శ్రీశైలం శ్యామ్ సంతోష్ కోటక్ మహేంద్ర బ్యాంక్ ఫైనాన్స్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం




**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దుప్పల్లి గ్రామంలో స్కూల్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం తప్పింది. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో గల ప్రైవేట్ స్కూల్ వ్యాన్ (సెయింట్ ఆన్స్ పాఠశాల స్కూల్ వ్యాన్) దుప్పెల్లి గ్రామానికి వచ్చి వెళ్తున్న క్రమంలో ప్రమాదవషాత్తూ స్టీరింగ్ రాడ్ విరిగి రహదారి పక్కకు స్కూల్ వ్యాన్ ఒరిగింది. ఈ ఘటనలో వ్యాన్‌లో ఉన్న స్కూల్ పిల్లలకు ఎవరికీ ఎలాంటి ప్రమాదం కాలేదు. దీనితో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. పాఠశాల బస్సులు, వ్యాన్‌ల ఫిట్ నెస్ పై జిల్లా రవాణా శాఖ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## వైభవంగా ఆందోల్ మైసమ్మ బోనాలు



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఆందోల్ మైసమ్మ బోనాల పండుగ మొదటిరోజు వైభవంగా ప్రారంభం అయ్యింది. శాలివాహన బోనం అమ్మవారికి సమర్పించి పండగను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షులు సిలివేరు వెంకటేష్, నాయకులు మల్కాజిగిరి బాబు, నాయకులు నర్సింహ్మా, కృష్ణ, రమేష్, శ్రీశైలం, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ వలలో పడవద్దని పోలీస్‌ల అవగాహన

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: సైబర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మభ్యపెట్టి ప్రజలకు డబ్బులు ఆశ చూపి ప్రలోభాలకు లొంగదీసే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని పోచంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆయన సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తు ప్రజలను చైతన్యం చేశారు. వ్యక్తుల బలహీనతలను బట్టి పెట్టిన పెట్టుబడికి రెట్టింపు డబల్ రెట్టింపు పేరుతో ఆశ చూపి వలలో ఎక్కువ డబ్బు ఇస్తామని మోసం చేస్తారని ఎట్టి పరిస్థితుల్లో నమ్మకూడదని హెచ్చరించారు. బ్యాంకులు పనిగట్టుకుని వ్యక్తిగత విషయాలను ఎప్పుడు షేర్ చేసుకోరని కేవలం సైబర్ నేరగాళ్లు మాత్రమే ఓటీపీ పేరుతో ఇంకా మరో రకమైనటువంటి మీరు డబ్బులు గెలుచుకున్నారు. మీ అకౌంట్ సరి అయినదేనా మీ వ్యక్తిగత అకౌంట్ నెంబర్ ఇదేనా అని అడిగినప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వారికి వివరాలు చెప్పకూడదని ఆయన హెచ్చరించారు. సొంత వాళ్లే తమ ప్రయోజనాల కోసం వివరాలు వెల్లడించని ఈ రోజుల్లో వేరే వాళ్ళు అడిగితే మనం ఎట్టి పరిస్థితిల్లో కూడా సొంత వివరాలను వెల్లడించకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ పోలీస్ వెంకన్న,ఏఎస్ఐ సైదిరెడ్డి, కానిస్టేబుల్స్ షాహిద్,



వినోద్, శ్రీను, రవీందర్, వెంకన్న ,శేఖర్ సంజీవ్ రెడ్డి,గోవర్ధన్ ప్రజలు పాల్గొన్నారు. స్థానిక పోలీసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ల పండుగ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/చౌటుప్పల్: ఫోటో గ్రాఫర్ల పండుగ ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ నెల 26,27,28 తేదిలలో ఎల్బీనగర్ లోని కెబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఫోటో పండగ జరగనుంది. వారు మాట్లాడుతూ మూడు రోజులు జరిగే ఫోటో ఎగ్జిబిషన్ జయప్రదం కావాలని ఆకాంక్షించారు. సృజనాత్మకతను ఉపయోగించి సమాజానికి మంచి ఫోటోలను అందించాలని అన్నారు. ఫోటో గ్రాఫర్స్‌కు మంచి నైపుణ్యం ఉంటే ఫోటో గ్రాఫీ రంగంలో రాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేణి రవీందర్, మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలు, ఫోటో గ్రాఫర్స్ మెట్టు రాంచంద్రారెడ్డి, ఉడుగు రమేష్, చింతల గణేష్, గంగపురం కాటంరాజు, నవీన్, కందగట్ల కృష్ణ, మధు, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ బోర్డు ఏర్పాటు చేయాలని ఎంపికి వినతి



ప్రజాపక్షం/భువనగిరి: భువనగిరిలో కేంద్రీయ విద్యాలయం వద్ద సర్వీస్ రోడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతనక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి కలెక్టరేట్ వద్ద వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: వచ్చే నెల ఆగస్టు 5, 6న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. భువనగిరి లోని కాలేజీలు హాస్టల్స్ విజిట్ చేసి అనంతరం ఉమెన్స్ కాలేజ్ వద్ద విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేశారు. బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి లక్షలాదిమందిగా తరలి రావాలని కోరారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సి,ఎస్టి,బిసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలన్నారు. దేశంలో ఖాళీగా ఉన్న 16



లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థల్లో ప్రైవేటీకరణ నిషేధించాలని చెప్పారు. బీసీ క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు వట్టెం మధు, చిన్నం సాగర్, పబ్బాల ఎలిషా, మనీషా రెడ్డి, శాలిని నాయక్, మాధురి, సంగీత, మౌనిక గౌడ్, వసుందరి, ప్రత్యూష, మానస, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయల రుణమాఫీని రైతుల ఖాతాలో గురువారం జమ చేసినందుకు జూలూరు గ్రామంలో శుక్రవారం ఆయన ఫ్లెక్సీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా అన్ని విధాలుగా ఆదుకొని రైతన్నల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని సందర్భంగా స్పష్టం చేశారు. ప్రతిపక్షాల విపక్షాల మాటలు ఎట్టి పరిస్థితులు నమ్మవద్దని రైతులకు వెన్నుదన్నుగా నిలిచి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అన్నపూర్ణ రాజ్యాంగ నిలుపుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిఉపాధ్యక్షులు సామమధు సూదన్ రెడ్డి,మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షలు కాసుల అంజయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి నర్సింహా, కార్యదర్శి తోట శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు పాముకుంట్ల దయాకర్, బాలకృష్ణ, డి బాబు, వెంకటేష్, వెంకటేష్, జంగయ్య, ఎండీ నజీర్, రాజేష్, జూలూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/మోత్కూర్ : ప్రభుత్వ పాఠశాలలో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంత్ కుమార్ అన్నారు. శుక్రవారం మోత్కూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో మహిళల విద్యార్థులకు బాత్‌రూమ్ శుభ్రంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. లైబ్రరీలో సౌకర్యాలు కూడా లేవన్నారు. పాఠశాలలో మంచినీటి సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో వైరల్ ఫీవర్‌తో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్‌గా ఈ సమస్యలన్నీ తీరేవరకు విద్యార్థులకు సరైన విద్య నాణ్యతతో కూడిన సదుపాయాలు కల్పించేంత వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మోత్కూరు మండల నాయకులు చందు, వినయ్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో మూడు పాడి గేదెలు మృతి



ప్రజాపక్షం/భువనగిరిరూరల్: విద్యుత్ షాక్‌తో 3 పాడి గేదెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం భువనగిరిలో వెలుగులోకి వచ్చింది. స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి పట్టణంలో ని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ వెనుక భాగంలో కట్ల యాదగిరి 3 బర్లు విద్యుత్ షాక్‌తో మృతి చెందాయ్ ఈ సందర్భంగా కట్ల యాదగిరి మాట్లాడుతూ విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం అయ్యిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇయ్యాలని డిమాండ్ చేసారు. దాదాపు 3 లక్షలు విలువ గల బర్లు చని పోయాయి తెలిపారు.

# సీసీటీవి పుటేజ్‌లు లేకుంటే లాడ్జీలను సీజ్ చేస్తాం


ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : లాడ్జీలల్లో సీసీటీవీ పుటేజీలు లేకుండా నిర్వహిస్తే అటువంటి లాడ్జీలను సీజ్ చేస్తామని యాదాద్రి ఏసిపి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో యాదగిరిగుట్ట లాడ్జీ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. దీనిలో భాగంగా లాడ్జీ నిర్వాహకులు రికార్డులను సరిగ్గా మెయిన్టేయిన్ చేయాలన్నారు. మైనర్ బాల, బాలికలకు గదులు అద్దెకు ఇవ్వకూడదని హెచ్చరించారు. అదేవిధంగా అనుమానాస్పదంగా లాడ్జీల వద్దకు వచ్చినా, రూము తీసుకుని అర్ధరాత్రి సమయంలో తిరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. యాత్రికుల వద్ద తప్పనిసరిగా ఆధార్ కార్డును తీసుకోవాలన్నారు. రూమ్లు నింపే వారికి ఐడీ కార్డులు ఇవ్వాలని,



12 గంటల తర్వాత లాడ్జీలు ఇవ్వవద్దన్నారు. లైసెన్స్‌లను ప్రతీ ఒక్కరూ కలిగి ఉండాలని, సీసీ టీవీ పుటేజీలు లేకుంటే మొదటి 15 రోజులు చూసి, వా రికి జరిమానా విధిస్తామన్నారు. ఆ తర్వాత అట్టి లాడ్జీ చట్ట పరంగా సీజ్ చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో సిఐ రమేష్, ఎస్ఐలు ఉదయ్, అనిల్ పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో మహిళా సుఖ ప్రసవం

వైద్యులు కాదన్నారు..కానీ అంబులెన్స్ లోనే కాన్పు



ప్రజాపక్షం/భువనగిరి రూరల్: భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో నివసిస్తున్న నిండు గర్భిణి ప్రసవం కోసం భువనగిరి జిల్లా ఆసుపత్రికి ఉదయం 5:30 సమయంలో వచ్చారు. మూడో కాన్పు కోసం శాంతి అనే నిండు గర్భిణీ ఆసుపత్రికి రాగానే పరీక్షించిన వైద్యులు రక్తహీనత తక్కువగా ఉన్నదని చెప్పి గాంధీ హాస్పిటల్‌కి వెళ్లాలని సూచించారు. పేషంట్ యొక్క బంధువులకు భువనగిరి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి వెంటనే వెళ్లాలని సూచించారు. తక్షణమే అక్కడ చేరుకున్న 108 సిబ్బందిని అంబులెన్స్‌లోకి తీసుకొని గాంధీ హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో కేవలం 5 కిలోమీటర్లు ప్రయాణించగానే పగిడిపల్లి దగ్గరికి రాగానే పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో వాహనాన్ని అక్కడే ఆపి 108 అంబులెన్స్ లోనే మహిళకు సుఖ ప్రసవం చేశారు. మూడవ కాన్పులో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మెరుగైన చికిత్స కోసం మళ్లీ జిల్లా ఆస్పత్రికి తరలించారు. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. సమయస్ఫూర్తితో అంబులెన్‌లో కాన్పు నిర్వహించిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు. వైద్యులు హాస్పిటల్లో కాన్పు నిర్వహించనందుకు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతిరోజు ప్రతి వార్డు పరిశీలన

మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/భువనగిరి: మన వార్డుకు మన చైర్మన్ రోజువారి ప్రణాళికలో భాగంగా ఇకనుంచి ప్రతిరోజు ప్రతి వార్డు పరిశీలన చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. భువనగిరి పట్టణంలోని స్థానిక 23వ వార్డులో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో శుక్రవారం పర్యటించారు.ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8గంటల వరకు వార్డులలో పరిశీలిస్తామన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి నేరుగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుతెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల



రెడ్డి, వార్డు సభ్యులు పడిగెల రేణుక ప్రదీప్, అధికారులు, నాయకులు, వార్డు ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల

**ప్రజాపక్షం/నందికొండ :** చీఫ్ ఇంజనీర్ ఆదేశాను సారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు శుక్రవారం ఉదయం 8 గంటలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు. మొదటి దఫాగా 500 టీఎంసీల నీటిని విడుదల చేయగా ఆ తర్వాత దానిని 1000 క్యూసెక్కుల నుంచి క్రమంగా సాయంత్రం వరకు 2000 క్యూసెక్కు లనీటిని పెంచుకుంటూ పోవడం జరుగుతుందని, ఈ నీటిని కేవలం తాగునీటి అవసరాల నిమిత్తం1.5 టీఎంసిల నీటిని మూడు రోజులపాటువిడుదల చేయటం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.ప్రస్తుతం కుడి కాలువ ద్వారా



5598 క్యూసెక్కుల నీటిని ఆంధ్రాకు విడుదలవుతూ ఉండగా ,శుక్రవారం ఎడమ కాలువ ద్వారా తెలంగాణకు నీటిని విడుదల చేశారు.

* సాగర్ రిజర్వాయర్ సమాచారం...

నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి గరిష్ట నీటి మట్టం 590 అడుగులు కాగా ఇది 312.50 టి ఎంసిలకు సమానం. ప్రస్తుత నీటిమట్టం 505అడుగులు ఉండగా ఇది 124.3370టి.ఎం.సి ల కు సమానం. అయితేనాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా55 98 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 2000 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా విడుదల అవుతుండగా, రిజర్వాయర్ కు ఎటువంటి ఇన్ఫ్లో రావటం లేదు. అదేవిధంగా ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి ఎటువంటి విద్యుత్తు ఉత్పత్తి జరగడం లేదు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మృతి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని చౌక్ల తండా గ్రామానికి చెందిన నూనె శ్రీనివాస్ నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం వెలుగులోనికి వచ్చింది. స్థానిక ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ నాయక్ గురు వారం అర్ధరాత్రి బీబీనగర్ నుండి తన స్వగ్రామంకు బైక్‌పై వెళు తుండగా బైక్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొని తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. శ్రీనివాస్ నాయక్ భార్య నువ్వునావత్ పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు, అనంతరం పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

## జాన్య మృతి బాధాకరం ఎంఎల్‌ఏ బాలు



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి :** మండలంలోని బాలాజీనగర్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన పూజారి మేఘావత్ జాన్య మృతి బాధాకరమని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. ఆయనవెంట నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల నాయకులు పాల్వాయి వెంకట్ రెడ్డి,గణపురం శంకర్,మాజీ ఎంపీటీసీ బన్సీలాల్, మాజీ సర్పంచ్ రామచంద్ర నాయక్,శ్రీరామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## కళాశాల పేరు వాల్ రైటింగ్ ధాతకు ప్రశంస




**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** ప్రభుత్వ కళాశాల ప్రారంభమైన రెండేళ్లకు ప్రధమ ధాత గా సహకారం అందించిన వ్యక్తిని కళాశాల అధ్యాపక బృందం సన్మానించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరును అద్దె భవనంలో నడుపుతున్న కళాశాల గోడ మీద ప్రభుత్వ జూనియర్ కళాశాల అని పెయింటింగ్ రాయించడంతో సునాయాసంగా గుర్తించుటకు సులువైన మార్గమని, తన దాతృత్వంతో ఆరువేల రూపాయలకు పైచిలుకు ఖర్చుపెట్టి ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నార్కట్ పల్లి లోని మారుతీ జనరల్ స్టోర్ యజమాని, జర్నలిస్ట్ వెంకట రెడ్డిని కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం, ప్రిన్సిపాల్ ముహమ్మద్ ఇస్మాయిల్ ప్రశంశించారు. అనంతరం శాలువా తో సన్మానించారు.కళాశాల ఏర్పడి రెండు సంవత్సరాల కు కళాశాల అభివృద్ధికి తోడ్పడిన ప్రధమ దాతగా చరిత్ర పుటల్లో నిలిచిపోతారని వెంకట రెడ్డిని ప్రిన్సిపాల్ అభినందించారు. కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి అభివృద్ధికితొడ్పాటు అందించాలని కోరారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలి

**ప్రజాపక్షం / మాడుగుల పల్లి :** మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సిపిఎం మండల సీనియర్ నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా నల్లగొండ, నాగార్జున సాగర్,మిర్యాలగూడ మూడు నియోజకవర్గాల గ్రామాలను కలుపుకుని మాడ్గులపల్లి మండలం ఏర్పడింది.మండలం ఏర్పడి ఇప్పటికి 8 సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికీ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు



సొంత భవనాలు నిర్మించకపోవడం బాధాకరం అన్నారు.మూడు నియోజకవర్గాలు కలిగి ఉన్నా అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదన్నారు.మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,విద్యార్థుల వసతి గృహం తదితర కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్ల నిర్మాణం చేపట్టాలి




**ప్రజాపక్షం /నల్లగొండ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకంలోని గృహలక్ష్మి పథకం ద్వారా పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కౌన్సిల్ సమావేశం మగ్దుంభవన్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశాన్ని ముఖ్య అతిథి హాజరై కాంతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఇంటి స్థలం లేని పేదలకు స్థలం ఇచ్చి ఆరు లక్షల రూపాయలు, ఇంటి స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కొరకు 6 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని వ్యవసాయ కూలీలకు 12000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లును వెంటనే విడుదల విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వము కొత్తగా రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లను ఇవ్వాలని, ప్రభుత్వం వద్ద ఉన్న మిగులు భూములను భూమి లేని పేదలకు భూ పంపిణీ చేపట్టాలని ఈనెల 29న జిల్లా కలెక్టర్ లకు మెమోరండం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లొడంగి శ్రవణ్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బోల్గూరి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ ఉషయ్య,వేముల బుచ్చయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాయిలి వెంకన్న, తిరిగి సంజీవ, ఉప్పునూతల రమేష్ , కోరి సత్తయ్య , నేరెళ్ల సైదయ్య ,వల్లెపు పెంటయ్య, దుబ్బ నరసింహ, వీ .పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ ధ్యేయం

**ప్రజాపక్షం/నాంపల్లి :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే కస్తూరి ఫౌండేషన్ ధ్యేయం అని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లపురాజుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగ్‌లు, మహనీయుల చిత్రపటాలను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని అన్నారు. 2017 నుండి కస్తూరి ఫౌండేషన్ విద్యారంగాన్ని సేవారంగంగా ఎంచుకొని మన ఊరు మన బడి మన భాద్యత అనే నినాదంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ



యువత క్సస్తూరి శ్రీచరణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు శ్రీను, నాంపల్లి సతీష్, మట్టిపల్లి శ్రీశైలం, శ్రీకాంత్, వీరేశం, లింగస్వామి, శ్రీకాంత్, నాగరాజు, జగన్, సైదులు, మహేష్, ఉపాధ్యాయులు రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలి

**ప్రజాపక్షం/నాంపల్లి :** పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి మురళికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లు దాదాపు 8వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని దాని వలన బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## పూడికతీత పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో నీటి సమస్య తలెత్తడంతో గ్రామ మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో శుక్రవారం గ్రామంలోని వెంటనే గ్రామంలో నీటి సమస్య మరల తలెత్తకుండా ఉండాలని బావి పూడిక తీత పనులను ప్రారంభించారు. నీటి సమస్య పరిష్కారానికి చూడటం జరుగుతుందని గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర మహేష్, ముదుగుల ఆనంద్, జూపల్లి సురేష్, మెడబోయిన చింటూ, ఆంజనేయులు, శ్రీశైలం, తుమ్మల లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి :** మండలంలోని అజ్మాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గుండాల సాయిలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న ఆపార్టీ నియోజకవర్గ నాయకుడు వడ్డే రమేష్ నాయక్ 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇరిగదిండ్ల రామకృష్ణ,మాజీ ఉప సర్పంచ్ ఆకనబోయిన వెంకన్న,మాజీ వార్డ్ మెంబర్ అఖిల్,యాదవ సంఘం అధ్యక్షులు ఫంగ కృష్ణయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు గార్లపాటి సైదయ్య,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ నీలకంఠం చిన్న రాములు,వస్కుల వెంకటయ్య,మోహన్,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు



**ప్రజాపక్షం/మర్రిగూడః** మండలంలోని శివన్నగూడ, అంతంపేట గ్రామాలలో అమ్మ మాట, అంగన్‌వాడీ బాట, కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ 30 నెలలు నిండిన బాల బాలికలు అందరిని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించి ఆరు సంవత్సరాలు వయసు వచ్చేంతవరకు అంగన్వాడి కేంద్రాలలో ఉంచిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. చిన్నారులకు అక్షర జ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసము, పౌష్టికాహారము. ఆహ్లాదకర వాతావరణం, మంచి భద్రత లభిస్తుందన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోని విధంగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతామన్నారు, చిన్నారులకు ఆట పాటలు, కథలతో పాటు, సంభాషణ నైపుణ్యము, ప్రాథమిక విద్య శ్రద్ధగా నేర్పిస్తున్నామని ఉచిత పౌష్టికాహారం, ఉచిత విద్య, వైద్యము అందిస్తున్నామని తెలి పారు. మాతృత్వము మానవత్వం, మేళవించి టీచర్లు, ఆయాలు, పిల్లలను అక్కున చేర్చుకుంటున్నారన్నారు. కార్యక్రమాలుటీచర్లు విజయశ్రీ, సువర్ణ, అనసూయ. కళమ్మ, అంబికా, సునీత, చిన్నారులు, తల్లులు, పాల్గొన్నారు.

# పాఠాలు బోధించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ హాలియాః** నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఉపాధ్యాయుని అవతారం ఎత్తి విద్యార్థులతో మమేకమై పాఠాలు బోధించి విద్యార్థులకు స్ఫూర్తి నింపారు. శుక్రవారం హాలియా లోని ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు శైలజను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో శానిటేషన్, పరిశుభ్రత, ఇక్కడ నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులతో చర్చించారు. అంతకుముందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో ముచ్చటించి గణితం, సామాన్య శాస్త్రం తదితర అంశాలపై ప్రశ్నలు సంధించారు. దీంతోపాటు పుస్తకాన్ని తీసుకొని విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు పలు సూచనలు చేసి వారిని ఆకట్టుకున్నారు. పాఠశాలలో శానిటేషన్ ద్వారా ఇబ్బంది పడుతున్న సమస్యను తెలుసుకున్న కలెక్టర్ అక్కడే ఉన్న ఏఈ , మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ ని పిలిచి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఏయి సాయి ప్రసాద్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పేలపూడి శైలజ, వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## రుణమాఫీ ప్రక్రియ పరిశీలన



**ప్రజాపక్షం/నాంపల్లి :** పంట రుణమాఫీ పథకంలో భాగంగా శుక్రవారం మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ ఎల్లయ్య మండల కేంద్రంలోని ఎస్‌బిఐ, ఏపిజివిబి బ్యాంక్‌లను సందర్శించి రుణమాఫీ ప్రక్రియను గమనించారు. ఇందులో భాగంగా లక్ష లోపు రుణం మాఫీ అయిన రైతుల వివరాలు తీసుకోవడం జరిగింది. అనంతరం మండలం కేంద్రంలోని ఎరువుల దుకాణాలను సందర్శించి డీలర్లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలి

ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళికృష్ణ

**ప్రజాపక్షం/నాంపల్లి :** పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి మురళికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లు దాదాపు 8వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని దాని



వలన బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు యాజమాన్యాలు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆట పాటలతో అంగన్‌వాడీ విద్య



**ప్రజాపక్షం/గుండాల :** ఆట పాటలతో ఆడే విద్య అంగన్‌వాడీ విద్య అని పిల్లలను తల్లితండ్రులు అంగన్‌వాడీ పాఠశాలలో చేర్పించి వారి మోత్కూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జివిఎస్ జ్యోత్స్న అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని మసాన్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన బడిబాటలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణిలకు, బాలింతలకు మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలో లోపు పిల్లలకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణిలకు శ్రీమంతాలు నిర్వహించి చిన్నారులతో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాక్ పాషా బేగం, పల్లె వైద్యం వైద్యాధికారి రాజేశ్వరి, ఏఎన్‌ఎం సంతోష, ఆశాలు రేణుక, అంగన్‌వాడీ టీచర్ వీర లక్ష్మి , గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## తిష్టవేసిన సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో తిష్టవేసిన సమస్యలను అధికారులు స్పందించి పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పార్టీ నిర్మాణశాఖ సమావేశం వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన శుక్రవారం రాంనగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీని మెరుగుపరచకుండా ఏండ్ల తరబడి కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. ప్రణాళికబద్ధంగా మురుగు కాల్వలు, రోడ్డు నిర్మాణాలు చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికే మురుగునీరు రోడ్ల మీదకు ప్రవహిస్తుందని, దీని వల్ల దోమలు వ్యాపించి ప్రజలు అనారోగ్యాన బారిన పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్‌కె.రహీం, వల్లపుదాసు శ్యామ్, ఎస్‌కె.పాషా పాల్గొన్నారు.

## సాగర్ నీటితో చెరువులు నింపాలి

**ప్రజాపక్షం/మునగాల:** నాగార్జున సాగర్ ఎడమకాలువకు తాగునీటి అవసరాల నిమిత్తం ప్రభుత్వం నీటిని విడుదల చేసినందున కాలువ పరిధిలోని గ్రామాల్లో గల చెరువులను, కుంటలను నింపాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వేసవికాలం నుంచి వర్షాలు లేకపోవడంతో భూగర్భజలాలు ఇంకిపోయాయని, ఫలితంగా చాల గ్రామాల్లో ప్రజలు తాగునీటి ఇబ్బంది ఎదుర్కొన్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగర్ నీటితో చెరువులు నింపి ప్రజల దాహర్తిని తీర్చాలని కోరారు.

## చెరువులను నింపి రైతాంగాన్ని ఆదుకోవాలి

**ప్రజాపక్షం-/ మిర్యాలగూడ:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎండిపోయిన చెరువులను, కుంటలను నింపి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పందిర్లపల్లి చెరువును ఆయన పరిశీలించి మాట్లాడారు. 600 ఎకరాల్లో ఉన్న పందిర్లపల్లి చెరువు నీళ్లు ఒట్టిపోయి ఉందన్నారు. దీంతో యాద్గార్‌పల్లి, బాదలాపురం, రుద్రారం, లక్ష్మి పురం గ్రామాల్లోని పంట భూములన్ని ఎండిపోయాయన్నారు. అదేవిధంగా హాలియా నుంచి రావులపెంట వరకు నాగార్జునసాగర్ ఎడమకాల్వ పక్కన ఉన్న గ్రామాల్లో ఎన్నో చెరువులు ఉన్నాయని, ఈ చెరువుల్లో నీళ్లు భూగర్భజలాలు అడుగంటిపోయినా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పట్టించుకోడం లేదని ఆరోపించారు. నల్లగొండ, సూర్యాపేటజిల్లాలో ఉన్న ఏ ఒక్క చెరువులను, కుంటలను నింపకుండా పెద్దదేవులపల్లి



నుంచి తూములను అన్నింటిని మూసివేసి రెవెన్యూ, పోలీసు అధికారులను కాపలా పెట్టి ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్‌కు నీళ్లు తరలించడం సరైన విధానం కాదన్నారు. పక్షపాతం లేకుండా సాగర్ నుంచి సూర్యాపేట జిల్లా చివరి వరకు ఉన్న చెరువులను, కుంటలను సాగర్ ఎడమకాల్వ నీళ్లో నింపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పోతుగంటి కాశీ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రారంభించినందున శుక్రవారం కొండమల్లేపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. బాణా సంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఊట్కూరి వేమన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేస్తుందని అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్ర



మంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు పసునూరి యుగేందర్‌రెడ్డి, గంధం సురేష్, రవినాయక్, లాలునాయక్, శంకర్‌నాయక్, తోటపల్లి వెంకటయ్య, వరికుప్పల శ్రీను, మంగ్యానాయక్, సురేష్, అందుగుల ముత్యాలు, బక్కులయ్య, నందీశ్వర్, ధనుంజయ, రమేష్‌నాయక్, పాండునాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు అందించాలి:ఎస్ఎఫ్ఐ




**ప్రజాపక్షం/నాంపల్లి :** రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సి, ఎస్టి, బీసి సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభం అయి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు ఇవ్వకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నాంపల్లి మండల కమిటి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ తక్షణమే జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి అన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు పంపిణి చేసే విధంగా కృషి చేయాలని పేద విద్యార్థుల తరుపున విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మండల కమిటి రాజశేఖర్, యువరాజ్, అభినవ్, విజయ్, పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీకి ఫేక్ మెసేజ్‌లు ఓపెన్ చేయవద్దు



**ప్రజాపక్షం/నల్లగొండ :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక మైన రైతు రుణమాఫీ కార్యక్రమం నేపథ్యంలో ఇదే అదునుగా చూసుకొని కొంత మంది సైబర్ నేరస్థులు వివిధ బ్యాంకుల లోగోస్ వాట్స్అప్ ప్రొఫైల్ పిక్స్ పెట్టి రైతు ఋణమాఫీ అంటూ ఏపికె ఫైల్స్ లాంటి లింకులను పంపుతున్నారు. రైతు రుణమాఫీ అంటూ ఫోన్ కాల్ చేసి ఓటిపిలు అడిగి కూడా రైతుల అకౌంట్లో ఉన్న డబ్బులు ఖాళీ చేస్తున్నారు. ఇలాంటి వాటిని నమ్మి మోసపోవద్దనీ ఎలాంటి వ్యక్తిగత సమాచారాన్ని అనుమానితులకు తెలపకూడని,ఇటువంటి సమాచారం సంబంధిత బ్యాంక్ వారిని సంప్రదించాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఎవరైనా ఇటువంటి సైబర్ నేరానికి గురియితే వెంటనే హెల్ప్ లైన్ నంబర్ 1930 కీ కాల్, లేదా సంబంధిత పోలీసు స్టేషన్లో రిపోర్ట్ చేయగలరని అన్నారు.

## మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్



**ప్రజాపక్షం/(నల్లగొండ)త్రిపురారంః** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి శ్రీనివాస్ అన్నారు.త్రిపురారం మండలం బాబుసాయి పేట గ్రామంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తుందని అన్నారు. రుణమాఫీతో రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపగాని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కలగాని శ్రవణ్ కుమార్, మాజీ ఎంపిటిసి గట్టు యాదగిరి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ వెదురుపల్లి నాగరాజు, చిన్న జానకయ్య, బచ్చు రంగయ్య, గోపగాని నరసయ్య, వెంకన్న, చిలుకూరు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గొప్లయిపల్లిలో కుభేర హోమం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలంలోని గొప్లయిపల్లి గ్రామంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రుద్ర యాగంలో భాగంగా శుక్రవారం కుబేర యాగం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ యాగ కార్యక్రమం ఆలయ వ్యవస్థపాక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు, భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**ప్రజాపక్షం/నిడమనూరు :** ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేయాలని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యుడు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల అర్హులైన పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని షరతులు లేకుండా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని ఆయన అన్నారు. ధరణిలో లోపాల వల్ల రైతులకు పాసు పుస్తకాలు అందలేదని, ఇది ప్రభుత్వ లోపం కారణంగా రుణమాఫీ వర్తింప చేయకపోవడం రైతుకు




నష్టమేనని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయం కోసం రైతులు తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన అన్నారు. అనేకమంది సన్నా చిన్నకారు రైతులు, కౌలు రైతులు వ్యవసాయం కోసం వ్యవసాయ పెట్టుబడుల కోసం బ్యాంకుల వద్ద అప్పులు తెచ్చారని, పేద రైతులు, కౌలు రైతులు బంగారం తాకట్టుపెట్టి బ్యాంకుల వద్ద పంట రుణాలు తెచ్చారని వారిని ప్రభుత్వం రైతులుగా గుర్తించక పోవడం విచారకరమని ఆయన అన్నారు. వ్యవసాయం కోసం తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో రుణమాఫీ చేస్తేనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన జీతాలు ఇవ్వకుంటే నిరవధిక సమ్మె



**ప్రజాపక్షం/దేవరకొండ:** ఆసుపత్రి కార్మికుల పెంచిన రూ. 15,600 వేతనాన్ని ఇవ్వకుంటే నిరవధిక సమ్మెకు వెనకాడబోమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. శుక్రవారం దేవరకొండ ఏరియా ఆసుపత్రి వద్ద నిరసన తెలిపారు. 100 పడకల ఆసుపత్రి గత ఆరు నెలల క్రితం పర్మిషన్ వచ్చింది, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వారి జీతాలు ఇవ్వకుండా పాత ఏడు వేల జీతాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్మికులకు పెంచిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేవరకొండ ఆసుపత్రి ఎదుట సమ్మె చేస్తున్న కార్మికుల వద్దకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాములునాయక్ వచ్చి రెండు రోజుల్లో పెంచిన జీతాలు కార్మికుల అకౌంట్లో వేయిస్తానని సమ్మెను తాత్కాలికంగా విరమించాలని కోరగా అందుకు తాత్కాలికంగా విరమిస్తున్నామని రెండు రోజుల్లో పెంచిన జీతాలు పిఎఫ్ ఇవ్వకుంటే సోమవారం నుండి నిరవధిక సమ్మెకు దిగుతామని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కోశాధికారి వెంకటరాములు, కార్మికులు రామేశ్వరమ్మ, రాణి, భద్రమ్మ, ప్రణమ్, వెంకటయ్య, శ్రీను, వనజ, శారత, చంటి, శ్రీలక్ష్మి , చందు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ఓ వ్యక్తికి సంవత్సరం కఠిన కారాగార శిక్ష

**ప్రజాపక్షం/చింతపల్లి :** దొంగతనం కేసులో ఓ వ్యక్తికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమాన విధిస్తూ దేవరకొండ ప్రిన్సిపల్ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పి రవీందర్ శుక్రవారం తీర్పునిచ్చారు. స్థానిక ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం ఏడు నెలల క్రితం మండల పరిధిలోని వెంకటంపేట గ్రామానికి చెందిన కలగోని భాగ్యమ్మ ఇంట్లో గడ్డం విష్ణుమూర్తి 17 తులాల వెండి పట్టా గొలుసులు దొంగతనం చేశాడు. బాధితురాలి భర్త సత్తయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఆధారాలతో సహ చార్జిషీట్‌ను కోర్టులో ఫైల్ చేశారు. ఈ కేసులో అసిస్టెంట్ ప్రాసిక్యూటర్ సంతోష్‌కుమార్ కేసు వాదించి నిందితుడికి శిక్ష పడేలా చేశారని ఎస్ఐ తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఎస్ఐ యాదయ్యను, కోర్టు కానిస్టేబుల్‌ను నగేష్‌ను, లైసన్ ఆఫీసర్ శ్రావన్ కుమార్‌ను జిల్లా ఎస్‌పి అభినందించారు.

## వృత్తి విద్యా సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/కోదాడ:** 2024–2025 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ వొకేషనల్ ద్వారా వృత్తివిద్యా సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులను స్వీకరణ జరుగుతుందని లక్ష్య ఎడ్యుకేషన్ అకాడమి కోఆర్డినేటర్ అనంతుల సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అకాడమిలో అందించే కోర్సులు ల్యాండ్ సర్వేయర్(6 నెలలు) బ్యూటిషియన్ (6 నెలలు),ప్రీప్రైమరీ టీచర్ శిక్షణ(12 నెలలు) కోర్సుల విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగులు,విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.10వ తరగతి ఉత్తీర్ణులైనవారు, ఆపై చదవిన వారందరికి అవకాశం ఉందన్నారు.రాష్ట్రంలో ల్యాండ్ సర్వేయర్, బ్యూటిషియన్,ప్రీ ప్రైమరీ టీచింగ్ ట్రైనింగ్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు.స్వల్పకాలిక వృత్తి విద్యా కోర్సులకు ప్రవేశాల విడుదల ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థల ఉపాధి,ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. అడ్మిషన్లకు ఈ నెల 30 చివరి తేది అని తెలిపారు. ఇతర వివరాల కోసం 9542107771,7981528312ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# కమ్యూనిస్టు పార్టీ అజేయమైనది

**ప్రజాపక్షం/చింతపల్లి :** కమ్యూనిస్టు పార్టీ అజేయమైనదని, భవిష్యత్తు కమ్యూనిస్టు పార్టీదేనని సిపిఐ చింతపల్లి మండల కార్యదర్శి పోలే వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామంలో శుక్రవారం గ్రామశాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని యుగంధర్‌రావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రతిఘటించడంలో కమ్యూనిస్టు పార్టీ ప్రజల తరుపున ముందుండి పోరాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు షరతులు లేని రుణమాఫీని అమలు చేసి, కొత్త రుణాలను అందించి వారిని ఆదుకోవాలని అన్నారు. సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలుచేసి పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులను, పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు.



ప్రజల పక్షాన నిలిచే ఎర్ర జెండా గ్రామ గ్రామాన రెపరెపలాడాలన్నారు. అనంతరం సిపిఐ ఘడియగౌరారం గ్రామశాఖ నూతన కార్యదర్శిగా ఉజ్జిని అంజిల్‌రావు, సహాయ కార్యదర్శులుగా బాదం మల్లేష్, కిష్టపర్‌ను, హొమంతాలపల్లి సిపిఐ గ్రామశాఖ నూతన కార్యదర్శిగా ముదిగొండ లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు మల్లోజు శేఖరాచారి, రామకృష్ణ, రామస్వామి, జంగయ్య, సత్తయ్య, యాదయ్య, ప్రేమ్‌సాగర్, సుందరయ్య, శ్రీకాంత్, చంటి, మహేందర్, లింగం, శ్రీను, రాఘవులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం పూర్తి స్థాయిలో అమలు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,



**ప్రజాపక్షం/డిండి :** డిండి గ్రామశాఖ నిర్మాణ సమావేశం శుక్రవారం సాగర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డిలు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు రుణమాఫీ అమలు చేయాలని, గృహజ్యోతి పథకం పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ గుండ్లపల్లి గ్రామశాఖ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. స్థానిక ఎన్నికలకు నాయకత్వం సిద్ధం కావాలని గ్రామాల్లో సైతం పార్టీని బలోపేతం చేసేందుకు రానున్న రోజుల్లో పార్టీ ఏపిలుపు ఇచ్చిన ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శులు విజేందర్‌రెడ్డి, శైలేష్, కార్యవర్గం కేశవులు, వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి లక్ష్మారెడ్డి, గోవర్ధన్, సలీం, లింగం, గంగయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.


## సంక్షేమ హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




వలమల్ల ఆంజనేయులు

**ప్రజాపక్షం/దేవరకొండ :** సంక్షేమ హాస్టళ్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి, విద్యార్థులసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల గృహాలుగా మారుతున్నాయని, కొత్త ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై దృష్టి సారించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, అధికారుల పర్యవేక్షణ లేక, మెనూ అమలుకాక, సౌకర్యాలు లేక విద్యార్థులు అల్లాడిపోతున్నారని అన్నారు. పాఠశాలలు తెరిచి నెల గడుస్తున్నా నేటికి పూర్తి స్థాయిలో నోట్ పుస్తకాలు, యూనిఫాంలు ఇవ్వలేదని చలికాలం సమీపిస్తున్న దుప్పట్లు కూడా పంపిణీ చేయక పోవడంతో చిన్నారులంతా చలికి వణికి పోతున్నారని మెనూ అమలు చేయకపోవడంతో చప్పిడి మెతుకులతోనే కాలం వెల్లదీస్తున్నారని పాఠశాలలకు వెళ్లే రోజునే వసతి గృహాల్లో నోట్ పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉన్నా ఏ వసతి గృహంలో విద్యార్థికి ఇంత వరకు పూర్తి స్థాయిలో ఇవ్వలేదని అన్నారు. పారిశుద్యం లేకపోవడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని, స్థానికంగా ఉండని వార్డెన్‌లపై చర్యలు తీసుకొని రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీకాంత్, శివ, సందేశ్, ప్రేమ్‌కుమార్, నరేష్, లక్ష్మీ చరణ్, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## దడవాయిలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** దడవాయిలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, వ్యవసాయ మార్కెట్లను షెడ్యూల్ జాబితాలో చేర్చాలని, సాధారణ మరణానికి కూడా దడవాయి కార్మికులకు బీమా ఐదు లక్షలు ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ, సూర్యాపేట దడవాయి యూనియన్ అధ్యక్షులు నూకల మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దడవాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐకెపి కేంద్రంలో తూకంకు దడవాయిలకు అవకాశం ఇవ్వాలని, ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ కార్మికులకు ఆగస్టు 15న నాటికి యూనిఫాం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దడవాయి కార్మికులందరు ఐక్యమత్యంగా ఉండి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి ఏలుగూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రేగంటి సందీప్, కోశాధికారి శ్రీనివాస్, యూనియన్ నాయకులు కందుల రాఘవులు, భూపతి, శంభులింగం, ఇమామ్, నాగేందర్, లింగస్వామి,పాల్గొన్నారు.

## బీరువా బహుకరణ



**ప్రజాపక్షం/పెన్‌పహడ్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200607 విద్యా సంవత్సరంలో పదవతరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు 12వేల రూపాయల విలువైన బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఇన్‌ఛార్జి ఎంఇఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ చదివిన పాఠశాలను, ఉపాధ్యాయులను గుర్తుంచుకొని పాఠశాలకు చేదోడు, వాదోడుగా తమవంతు సాయం అందించడానికి ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.రవి, ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్, రషీయా, విద్యార్థులు నాగేంద్రబాబు, హుస్సేన్, కర్నాటి సైదులు, సయ్యద్ పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలలో మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



ప్రజాపక్షం/చింతలపాలెం (మేళ్లచెర్వు) : పిహెచ్‌సీలలో సీజనల్ వ్యాధులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని పిహెచ్‌సిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు పడుతున్నందున మలేరియా,డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా పిహెచ్‌సికి వచ్చేవారికి టెస్టులు చేసి రిపోర్టు ఆధారంగా చికిత్స అందించాలన్నారు. పిహెచ్‌సి ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పిహెచ్‌సీలలో మందుల కొరత ఉండకూడదని, మందుల స్టోర్‌తో పాటు స్టాక్ వివరాలను పరిశీలించారు.అనంతరం పిహెచ్‌సి సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించి ప్రతి ఒక్కరు హాస్పటల్‌లో అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు.ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంప్ హౌజ్ నిర్మాణ స్థలంను ఆయన పరిశీలించారు.చింతలపాలెం మండలం వెల్లటూరు రెవిన్యూ పరిధిలో నిర్మించే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంపు హౌజ్ నిర్మాణానికి కృషి చేయాలని రెవిన్యూ అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాసులు,డాక్టర్ వేణు గోపాల్, తహసీల్దార్‌లు జ్యోతి,సురేందర్‌రెడ్డి, హాస్పటల్ సిబ్బంది, తదితనేలే ఉన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే బాలునాయక్



ప్రజాపక్షం/డిండి : రైతులను అప్పుల పాలు చేసి రైతు రుణాలను మాఫీ చేయకుండా రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం నిలువు దోపిడి చేసిందని అలాంటి రైతులను ఆదుకునేందుకు ఇచ్చిన మాట కోసం రైతులను అక్కున చేర్చుకొని రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలో రైతులు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భారీ సంఖ్యలో ఎడ్ల బండ్లు, రైతులు డిండి అగ్రికల్చర్ ఫామ్ నుండి రాజీవ్ చౌక్ వరకు రైతులు, కాంగ్రెస్, సిపిఐ కార్యకర్తల ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఏ బాలునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాటిస్తే నిలబెట్టుకుంటుందని వరంగల్ డిక్లరేషన్‌లో మాట ఇచ్చినం, నిలబెట్టుకున్నామని డిసెంబర్ 09న సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రుణాల మాఫీకి శ్రీకారం చుట్టామని అన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీల నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని లక్ష నుండి మొదలై జులై నెలాకరుకు లక్ష 50వేలు, ఆగస్టు వరకు రెండు లక్షల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుంటామని రైతులకు భరోసా కల్పించారు. రైతు భరోసాను అసెంబ్లీ బడ్జెట్ అనంతరం అమలు చేస్తామని ఎకరాకు 7500 రెండు పంటలకు 15000 అమలుచేస్తామని అన్నారు. 46 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి ఉచిత కరెంట్ వాడుకుంటున్నారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని అన్నారు. పేదవాడికి సొంతింటి కల నెరవేర్చేందుకు 5లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, మొత్తం 5వేల ఇండ్లను నియోజకవర్గ ప్రజలకు ఇస్తామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొనసాగుతుందని, ఆరోగ్యశ్రీ 10లక్షలలకు పెంచామని, రేషన్ కార్డులను త్వరలో ఇస్తామని, డిండి ఆసుపత్రికి అంబులెన్స్ 15రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. ఎస్ఎల్‌బిసి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మూడు సంవత్సరాలలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. దేవరకొండ ఆసుపత్రిని 100 పడకలుగా కాంగ్రెస్ చేస్తే బిఆర్ఎస్ 80 పడకలకు పరిమితం చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 200 పడకలకు ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. డిండి ఆసుపత్రిని 30 పడకలకు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. డిండి ఐబి భూముల రైతుల సమస్యను పరిష్కరించి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలిచ్చి తీరుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, సిపిఐ నాయకులు వెంకటరమణ, బుచ్చిరెడ్డి, మైనోద్దీన్, కనకాచారి, నాయకులు జంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రుక్మారెడ్డి, యాదగిరిరావు, దామోదర్‌రావు, నాగార్జునరెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీను, కాశన్న, విష్ణువర్ధన్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, రాంసింగ్, యువజన కాంగ్రెస్, గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఉన్నత ప్రమాణాలతో సాంకేతిక విద్య

## కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ



ప్రజాపక్షం/కోదాడ : ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడుకున్న సాంకేతిక విద్యను అందించే ఉమ్మడి జిల్లాలోని ఏకైక ఇంజనీరింగ్ మహిళా కళాశాల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అని కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కిట్స్ మహిళా ఇంజనీరింగ్ డిప్లొమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డిప్లొమా కోర్సుతో త్వరగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు.కళాశాల నుండి డిప్లొమా పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. విద్యార్థినులు కళాశాల యజమాన్యం కల్పించే సదుపాయా లు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గాంధీ,అకడమిక్ అడ్వైజర్ పోతుంగటి నాగేశ్వరరావులు మా ట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రతీకగా కిట్స్ కళాశాల నిలుస్తుందన్నారు. విద్యార్థినులు ఇష్టపడి చదవాలన్నారు. ఏవో కృష్ణారావు, హెచ్ఓడిలు రమేష్, నరేష్‌రెడ్డి, స్రవంతి,జనార్ధన్,అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి




ప్రజాపక్షం/కోదాడ: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం నుండి తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మహిళలకు అనేకమైనటువంటి హామీలు ఇచ్చి నేటి వరకు అందులో కొన్నింటిని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. తక్షణమే మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఒంటరి మహిళలకు రూ.2500, కళ్యాణలక్ష్మీ తో పాటు తులంబంగారం అందించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పివోడబ్ల్యు హుజూర్‌నగర్,కోదాడ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మీ పావని,శ్యామల,దుర్గ,అలివేలు, నాగమణి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతురాజ్యం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు రాజ్యం వస్తుందని మరోసారి నిరూపితమైందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం రూ.2లక్షల రుణమాఫీ చేస్తూ రైతుల ఖాతాల్లో నగదు జమచేసిన సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి,మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పిఏసిఎస్ కార్యాలయంలో బూరుగడ్డమాచవరం,కరక్కాయలగూడెం, గోపాలపురం,మర్రిగూడెం రైతులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ సభలో రాహుల్‌గాంధీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు యరగాని భిక్షం,గడ్డం నాగయ్య, అంకతి ప్రభాకర్, బ్రహ్మం, మాజీ సర్పంచ్ నాగసైదులు, బీసీ సెల్ అధ్యక్షుడు గురవయ్య, కస్తాల రాములు, చిన్న నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యరగాని సైదులు, పిల్లుట్ల వీరయ్య,నరసింహ, తోట వీరబాబు, యరగాని గోపి, వెంకట నారాయణ,సైదులు,గువ్వల నాగేంద్ర,కస్తాల నాగరాజు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి



ప్రజాపక్షం/అనంతగిరి : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఎంఈవో సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్యగూడెం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం సతీష్ ఆధ్వర్యంలో ఓ దాత సహాయంతో ఎంఈవో చేతుల మీదుగా పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులు,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామాగ్రి అందచేసిన దాతను ప్రత్యేకంగా కొనియాడారు.కార్యక్రమంలో షేక్ యాకోబ్‌పాషా,ఉపాధ్యాయులు ఉపేందర్, పాలారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్‌డి సైదులు,మాజీ ఉప సర్పంచ్ కమల్,గ్రామపెద్దలు సయ్యద్,సిరాజ్, కా సీం, రాజ్వీ,షరీఫ్, హుస్సేన్, సైదా,సాధిక్ పాల్గొన్నారు.

# దేవాలయంలో గోమాతకు ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహలక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం గోమాతకు గోపూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు హరీష్‌కుమారచార్యులు నిర్వహించారు.అనంతరం శ్రీగోదావేణుగోపాల భజనమండలి వారిచే భజన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణ్‌రావు,కూన్‌రెడ్డి మీనారెడ్డి,గోపాలం, సైదులు, మాధవ్, యలమంచమ్మ, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి,కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

# అమ్మమాట—అంగన్‌వాడీ బాట



ప్రజాపక్షం/నేరేడుచర్ల: మండలంలోని బక్కయ్యగూడెం అంగన్‌వాడి కేంద్రంలో అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పిఎస్ హెచ్‌ఎం కృష్ణయ్య,అంగన్‌వాడి టీచర్ ఇందిరామ్మ, మాట్లాడుతూ 3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు విద్యతో పాటు,ఆట,పాట, మంచి అలవాట్లు, పౌష్టికాహారం అందించబడుతుందన్నారు.కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు సాయినాథ్,నవ్య,సృజన,వరలక్ష్మీ,బీబీ,సుజాత,పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

ప్రజాపక్షం/చింతలపాలెం : మహా సిమెంట్ వారి సహకారంతో శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ విజయనగరం వారి ఆధ్వర్యంలో దివ్యాంగుల సహాయ ఉపకరణాలైనటువంటి వీల్‌ఛైర్,ట్రైసైకిల్,చెవిటిమిషన్,జైపూర్ రబ్బర్‌చెయ్యి,జైపూర్ రబ్బర్‌కాలు పరికాల ఎంపిక శిబిరం ఈ నెల 24న జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న మిర్చియార్డ్‌లో నిర్వహించడం జరుగుతుందని 2016 చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు,నిర్వాహకులు షేక్ నయీమ్, చిలక నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ మండల దివ్యాంగులు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎంపిక శిబిరానికి వచ్చేటప్పుడు దివ్యాంగులు సదరం సర్టిఫికెట్,ఆధార్,రేషన్‌కార్డు జిరాక్స్‌లు, రెండు పాస్‌ఫోటోలు వెంట తీసుకుని రావాలని వారు కోరారు.

# ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించిన విద్యార్థిని లక్ష్మీప్రియ

ప్రజాపక్షం/నేరేడుచర్ల: పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన చందా లక్ష్మీ ప్రియ 2024 సంవత్సరానికి గాను రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ ( బాసర) ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది.కాగా శ్రీవాణి పాఠశాలలో విద్యను అభ్యసించిన లక్ష్మీ ప్రియ పదవతరగతిలో 10 జిపిఏ సాధించింది.శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యకు ధీటుగా గ్రామీణ ప్రాంతంలోని తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం తమ పాఠశాలకు గర్వకారణమన్నారు. ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన లక్ష్మీ ప్రియకు అభినందనలు తెలియజేశారు.